22. బందూరా ప్రకారం సాంఘిక అభ్యసన ప్రక్రియలో మొదటి అంశం

1) ధారణ 2) పునరుత్పాదకం 3) అవధానం 4) పునర్బలనం

23. క్రింది వానిలో ఒకటి బ్రూనర్ బోధనా సిద్ధాంతానికి సంబంధించనిది

1) సన్నద్ధత 2) విశ్లేషణ

3) విషయ నిర్మాణము 4) వరుసక్రమం

24. ఒక ప్రాథమిక పాఠశాలలో 151 మంది పిల్లలు వున్నారు. విద్యాహక్కు చట్టం - 2009 ప్రకారం ఆ పాఠశాలలో వుండాల్సిన ఉపాధ్యాయుల సంఖ్య

1) 5గురు ప్రాథమిక ఉపాధ్యాయులు + ఒక సైన్స్ ఉపాధ్యాయులు

2) 4గురు ప్రాథమిక ఉపాధ్యాయులు + ఒక భాషోపాధ్యాయుడు

3) 4గురు ప్రాథమిక ఉపాధ్యాయులు + ఒక ప్రధాన ఉపాధ్యాయుడు

4) 5గురు ప్రాథమిక ఉపాధ్యాయులు + ఒక ప్రధాన ఉపాధ్యాయుడు

25. NCF -2005 ప్రకారం పిల్లలకు భౌతికంగా అసౌకర్యం కలిగించగల సాధారణాంశం

1) సంరక్షించే పాఠశాల సిబ్బంది 2) సమీపంలో పాఠశాల

3) సౌకర్యంవంతమైన టాయిలెట్లు 4) బరువైన పుస్తకాల సంచులు

26. ఈ నాయకత్వశైలి యందు నాయకుడు నామమాత్రంగా ఉంటాడు. సభ్యులు పూర్తి స్వేచ్ఛను కలిగి వుండి, తుది నిర్ణయాలు తమకు తామే తీసుకుంటారు.

1) ప్రజాస్వామ్య 2) నిరంకుశ 3) జోక్యరహిత 4) మిశ్రమ

27. కార్ల్ రోజర్స్‌చే ప్రతిపాదించబడిన మంత్రణ విధానం

1) నిర్దేశిత మంత్రణం 2) అనినిర్దేశిక మంత్రణం

3) శ్రేష్ఠగ్రహణం మంత్రణం 4) ఆధిపత్య మంత్రణం

28. క్రింది వారిలో 'విద్యనేర్వగల మానసిక వికలాంగులు'

1) సంపూర్ణ బుద్ధి మాంద్యులు 2) తీవ్రబుద్ధి మాంద్యులు

3) మిత బుద్ధి మాంద్యులు 4) స్వల్ప బుద్ధి మాంద్యులు

29. క్రింది వానిలో బౌద్ధిక వనరు

1) శాస్త్రవేత్తలు 2) జలపాతాలు

3) వ్యవసాయ క్షేత్రాలు 4) జంతు ప్రదర్శనశాల

30. నిర్మాణాత్మక మదింపు నందు స్లిప్ టెస్ట్‌కు ఇవ్వవలసిన భారత్వం

1) 10 మార్కులు 2) 20 మార్కులు 3) 25 మార్కులు 4) 15 మార్కులు

కింది పద్యం చదివి 31 నుండి 35 ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.

తనువ దెవరి సొమ్ము తనదు పోషింప
ద్రవ్యమెవరి సొమ్ము దాచుకొనంగఁ
బ్రాణమెవరి సొమ్ము పారిపోవక నిల్ప
విశ్వదాభిరామ! వినురవేమ!

31. దాచుకొనంగ బ్రాణమెవరి ' విడదీస్తే

1) దాచుకొనంగన్ + ప్రాణము + ఎవరి

2) దాచుకొనంగ + ప్రాణ + మెవరి

3) దాచుకొన + ప్రాణము+ ఎవరి

4) దాచుకొనంగం + బ్రాణం + ఎవరి

32. ఈ పద్యంలోని మకుటం

1) వినుర వేమ ! 2) వేమ!

3) అభిరామ ! వినురవేమ! 4) విశ్వదాభిరామ ! వినురవేమ!

33. ఈ పద్యాన్ని అనుసరించి

1)తనువును పోషించకూడదు 2) తనువే ముఖ్యమైంది

3) తనువు ఒక ధనం 4) తనువు మనది కాదు

34. 'పారిపోనీయకుండా దీన్ని నిల్పలేం' - అంటున్నాడు కవి-

1) ప్రాణం 2) శరీరం 3) విశ్వం 4) సొమ్ము

35. ఈ పద్యం ద్వారా వేమన చెప్పదలచుకున్నదేమి?

1) తనువు, ధనం, ప్రాణం - ఎవ్వరిదైనా కాపాడవచ్చు

2) తను ధన ప్రాణాలు విలువైనవి

3) తనువు, ధనం, ప్రాణం ఇతరులవి

4) తనువు,ధనం, ప్రాణం మనం కాపాడుకోలేం

LIVEWORKSHEETS